## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.13-10-2023 శుక్రవారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 11-10-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/126- ది.21-09-2023 గురువారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/127- విజయవాడ నగరపాలక సంస్థ నందు వెహికల్ డిపో నైట్ షెల్టర్ ను నిర్వహించుచున్న రూట్స్ హెల్త్ ఫౌండేషను వారు ది:31-8-2023న తమ కాల పరిమితి ముగియుచున్నందున తిరిగి వారి కాలమును ఐదు సంవత్సరముల పాటు పొడిగించవలసినదని అర్జీ ద్వారా తెలియజేసినారు.

విజయవాడ నగరపాలక సంస్థ నందు 4 పట్టణ నిరాశ్రయుల వసతి గృహములు నిర్వహించ బడుచున్నవి. ప్రస్తుతం వెహికల్ డిపో రైల్వే స్టేషన్ దగ్గర గల నైట్ షెల్టర్ ను రూట్స్ హెల్త్ ఫౌండేషను వారిచే నిర్వహించబడుచున్నది. వారి కాలపరిమితి 5 సం॥లు ది: 31-8-2023తో ముగియనున్నది. వారికి G.O.Ms.No:511 MA&UD(UBSS) Department, Dt:28-12-2013 ప్రకారము DAY NULM ద్వారా O&M charges చెల్లించబడుచున్నవి. సదరు DAY NULM MEPMA వారి కాలపరిమితి ది: 31-8-2023తో ముగియును.

రూట్స్ హెల్త్ ఫౌండేషన్ వారు వెహికల్ డిపో నైట్ షెల్టర్ వారిచే ది: 01-09-2018 నుండి అనగా 5 సంవత్సరముల నుండి నిర్వహించబడుచున్నది. ప్రతి నెల సగటు 85 మంది నిరాశ్రయులు ఆశ్రయము పొందుచున్నారని, ప్రతి నెల NGO ఆధ్వర్యంలో రాత్రి సమయములో డ్రైవ్ చేసి నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయముతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించి, మంచి ఆహారము మరియు హెల్త్ చెక్ అప్ లు చేసి మందులు అందించడం, TV సౌకర్యం, లైఫ్ సిల్క్స్ కొరకు ఆరోగ్యపరమైన కార్యక్రమాలు చేసియున్నారు.

కావున పైన తెలియజేసిన ప్రకారము ది: 1-9-2023 నుండి ది:31-8-2024 వరకు ఒక సంవత్సర కాలము పొడిగించుటకు మరియు GO.Ms.No.347, Dt.29-10-2018 MA&UD (UBS) Department ప్రకారం VMC జనరల్ ఫండ్స్ నుండి O&M charges నెలకు రూ.1,00,000/- లు చెల్లించు విషయమై తగు నిర్ణయం కొరకు స్టాండింగ్ కమిటి వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(Rc.U4-138078/2019)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం94., తేది.21-09-2023 నందు వాయిదా వేయడమైనది)***

3/128- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్ర కీలాద్రి, విజయవాడ దసరా మహోత్సవాలు 2023 సంవత్సరము ది.15.10.2023 నుండి 26.10.2023 వరకు నిర్వహించుటకు గాను తాత్కాలిక త్రాగునీరు మరియు మొబైల్ టాయిలెట్స్ తదితర ఏర్పాట్లు చేయవలసిందిగా ది.08.09.2023న విజయవాడ కలెక్టర్ గారి క్యాంపు ఆఫీస్ నందు సమావేశము నిర్వహించబడింది.

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, విజయవాడ నందు ది.15.10.2023 నుండి 26.10.2023 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్ధమై విచ్చేయుదురు. సదరు భక్తుల సౌకర్యార్ధము వారికి తాత్కాలిక త్రాగునీరు (25 ప్రదేశాలలో) ఏర్పాటు చేయుట గాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి వారు తమ లేఖ ఆర్.సి.నెం.ఇ1/3992/2023, తేది.17.09.2023 ద్వారా కోరియున్నారు. కావున పై అధికారుల ఆదేశముల ప్రకారము తాత్కాలిక త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయగా రూ.24.75 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Additional Temporary Toilets to Sri Durga Malleswara Swamivarla Devastanam for Dasara Festival-2023. | 24,75,000/- |

కావున పైన తెలిపిన అంచనాలు మరియు చేసిన పనుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు-2023 ముగిసిన అనంతరం దేవస్థానం నుండి చెల్లించగలవారము అని దేవస్థానము కార్యనిర్వహణాధికారి వారు, లేఖ ఆర్.సి.నెం.ఇ1/3992/2023, తేది.17.09.2023 ద్వారా తెలియజేసియున్నారు.

కావున అంచనా విలువ రూ.24.75 లక్షలు నగరపాలక సంస్థ విజయవాడ నిధుల నుండి ఖర్చు చేసి అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి నుండి వచ్చిన నిధులను నగరపాలక సంస్థ ఖజానాకు జమ చేయుటకు స్థాయి సంఘం ఆమోదమునకు లోబడి మేయరు గారు ముందుగా మంజూరు చేసిన చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.
(Rc.E6-117659/2023)

4/129- శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్ర కీలాద్రి, విజయవాడ దసరా మహోత్సవాలు-2023 సంవత్సరము ది.15.10.2023 నుండి 26.10.2023 వరకు నిర్వహించుటకు గాను తాత్కాలిక త్రాగునీరు మరియు మొబైల్ టాయిలెట్స్ తదితర ఏర్పాట్లు చేయవలసిందిగా ది.08.09.2023న విజయవాడ కలెక్టర్ గారి క్యాంపు ఆఫీస్ నందు సమావేశము నిర్వహించబడింది.

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, విజయవాడ నందు ది.15.10.2023 నుండి 26.10.2023 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్ధమై విచ్చేయుదురు. సదరు భక్తుల సౌకర్యార్ధం వారికి తాత్కాలిక త్రాగునీరు (25 ప్రదేశాలలో) ఏర్పాటు చేయుటగాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి వారు తమ లేఖ ఆర్.సి.నెం.ఇ1/3992/2023, తేది.17.09.2023 ద్వారా కోరియున్నారు. కావున పై అధికారుల అదేశముల ప్రకారము తాత్కాలిక త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయగా రూ.38.92 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Supply of Drinking Water packets for Drinking water supply arrangements to Pilgrims during Dusserah Festival (15.10.2023 to 26.10.2023) at Sri Durga Malleswara Swamy Varla Devasthanam of 38th division in Circle-1 Area. | 38,92,000/- |

కావున పైన తెలిపిన అంచనాలు మరియు చేసిన పనుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు-2023 ముగిసిన అనంతరం దేవస్థానం నుండి చెల్లించగలవారము అని దేవస్థానము కార్యనిర్వహణాధికారి వారు లేఖ ఆర్.సి.నెం.ఇ1/3992/2023, తేది.17.09.2023 ద్వారా తెలియజేసియున్నారు.

కావున అంచనా విలువ రూ.38.92 లక్షలు నగరపాలక సంస్థ విజయవాడ నిధుల నుండి ఖర్చు చేసి అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి నుండి వచ్చిన నిధులను నగరపాలక సంస్థ ఖజానాకు జమ చేయటకు స్థాయి సంఘం ఆమోదమునకు లోబడి మేయరు గారు ముందుగా మంజూరు చేసిన చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.E6-117927/2023)

5/130- శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్ర కీలాద్రి, విజయవాడ దసరా మహోత్సవాలు-2023 సంవత్సరము ది.15.10.2023 నుండి 26.10.2023 వరకు నిర్వహించుటకు గాను తాత్కాలిక త్రాగునీరు మరియు మొబైల్ టాయిలెట్స్ తదితర ఏర్పాట్లు చేయవలసిందిగా ది.08.09.2023న విజయవాడ కలెక్టర్ గారి క్యాంపు ఆఫీస్ నందు సమావేశము నిర్వహించబడింది.

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, విజయవాడ నందు ది.15.10.2023 నుండి 26.10.2023 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థమై విచ్చేయుదురు. సదరు భక్తుల సౌకర్యార్థం వారికి తాత్కాలిక త్రాగునీరు (25 ప్రదేశాలలో) ఏర్పాటు చేయుటగాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి వారు తమ లేఖ ఆర్.సి.నెం.ఇ1/3992/2023 తేది.17.09.2023 ద్వారా కోరియున్నారు. కావున పై అధికారుల ఆదేశముల ప్రకారము తాత్కాలిక త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయగా రూ.23.96 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Engaging of labour for distribution of water packets to Pilgrims at various points during Dusserah Festival (15.10.2023 to 26.10.2023) at Sri Durga Malleswara Swamy Varla Devasthanam of 38th division in Circle-1 Area. | 23,96,000/- |

కావున పైన తెలిపిన అంచనాలు మరియు చేసిన పనుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు-2023 ముగిసిన అనంతరం దేవస్థానం నుండి చెల్లించగలవారము అని దేవస్థానము కార్యనిర్వహణాధికారి వారు లేఖ ఆర్.సి.నెం.ఇ1/3992/2023, తేది.17.09.2023 ద్వారా తెలియజేసియున్నారు.

కావున అంచనా విలువ రూ.23.96 లక్షలు నగరపాలక సంస్థ విజయవాడ నిధుల నుండి ఖర్చు చేసి అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి నుండి వచ్చిన నిధులను నగర పాలక సంస్థ ఖజానాకు జమ చేయటకు స్థాయి సంఘం ఆమోదమునకు లోబడి మేయరు గారు ముందుగా మంజూరు చేసిన చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.E6-117928/2023)

6/131- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 39వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారు మరియు గౌరవ 39వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.05-09-2023న పర్యటించినారు. వార్డు పర్యటనలో కుమ్మరిపాలెం సెంటర్ నుంచి గుప్తా సెంటర్ వరకు నూతన డ్రైయిన్ నిర్మించవలసినదిగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2023-24 రేట్ల ప్రకారము రూ.34,00,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 39వ డివిజన్ లో కుమ్మరిపాలెం సెంటర్ నుండి గుప్తా సెంటర్ వరకు నూతన డ్రైయిన్ నిర్మించుట గురించి.<br>డ్రైయిన్ పొడవు: 325.00 mt. | 34.00 |
| | మొత్తము | 34.00 |

అంచనా విలువ రూ.34,00,000/లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-117024/2023)

7/132- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 42వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు 42వ డివిజన్ నందు రామాలయం స్ట్రీట్ నందు బి.టి.రోడ్డు నిర్మించవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.22,77,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 42వ డివిజన్ నందు రామాలయం స్ట్రీట్ నందు బి.టి.రోడ్డు నిర్మించుట గురించి.<br>బి.టి.రోడ్డు పొడవు: 300.00 mt.<br>వెడల్పు: 4.50 mt. | 22.77 |
| | మొత్తము | 22.77 |

అంచనా విలువ రూ.22,77,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-116817/2023)

8/133- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 42వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారు మరియు గౌరవ 42వ డివిజన్ కార్పొరేటర్ గారి ఆదేశాల మేరకు నేతాజీ స్కూల్ మెయిన్ రోడ్డు నందు సిమెంట్ రోడ్డు నిర్మించవలసినదిగా కోరియున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంచనాలు తయారు చేయగా రూ.49,84,000/-లు వచ్చియున్నది.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2023-24 రేట్ల ప్రకారము రూ.49,84,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 42వ డివిజన్ లో నేతాజీ స్కూల్ మెయిన్ రోడ్డు నందు సిమెంట్ రోడ్డు నిర్మించుట గురించి.<br>రోడ్డు పొడవు: 330.00 mt. | 49.84 |
| | మొత్తము | 49.84 |

అంచనా విలువ రూ.49,84,000/లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-116902/2023)

9/134- ది.07-09-2023న గల శ్రీ కటారి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టరు, కోడ్ నెం.4203 గారి అర్జీని చదవడమైనది.

శ్రీ కటారి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టరు గారు తన అర్జీ నందు తాను కొంతకాలముగా గుండె జబ్బుతో బాధపడుచున్నాననియూ, కావున, ది.30-11-2023న సాయంత్రం విధుల నుండి స్వచ్ఛంద పదవి విరమణ యిప్పించవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ కటారి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇనస్పెక్టరు, విజయవాడ నగరపాలక సంస్థ యందు ది.02-01-1989న పబ్లిక్ హెల్త్ వర్కర్ గా జాయిన్ అయినారు. అతను 34 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసియున్నారు. అతని ఒరిజినల్ రిటైర్మెంటు తేది.30-06-2027, అతను పుట్టిన తేది.01-07-1965 ఆంధ్రప్రదేశ్ పెన్షన్ రూల్స్ 1980 లోని రూల్ 43(1) ప్రకారం ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా 20 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసిన పిమ్మట, స్వచ్ఛంధ పదవీ విరమణకు అర్హుడు. శ్రీ కటారి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టరు, విజయవాడ నగరపాలక సంస్థ యందు షుమారుగా 34 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసియున్నాడు.

కావున, శ్రీ కటారి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టరు గారిని ది.30-11-2023 సాయంత్రం నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు గాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. ఎఫ్ 2-116131/2023)

10/135- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశములను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.08.2023 నుండి 30-09-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 66 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.08.2023 నుండి 30-09-2023 వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 66 పనులు రూ.258.43 లక్షలు వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.EE3-114661/2023)

11/136- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు వేసవి కాలంలో శిక్షణ తరగతులలో భాగంగా కంప్యూటర్ శిక్షణ ఇచ్చుటకు మేనజర్ బి.డి.పి.యస్ విజయవాడ వారు తన యొక్క సమ్మతిని తెలియచేస్తూ ఈ క్రింది తెలిపిన కోర్సుకు సంబంధించిన ఫీజు వివరములు తెలిపియున్నారు.

1. ఆఫీస్ అటో మేషన్ 45 రోజులు ఒక్కొక్కరికి రూ.3,000/- లు చొప్పున
2. అకౌంటింగ్ ప్యాకేజ్ (Tally) 45 రోజులకు ఒక్కొక్కరికి రూ.4,000/- లు చొప్పున
3. డెస్క్ టాప్ పబ్లిషింగ్ (DTP) 45 రోజులకు ఒక్కొక్కరికి రూ.6,000/- లు చొప్పున

కావున బ్యాచ్ కు 60 మంది చొప్పున 6 బ్యాచ్ లలో నిరుద్యోగ యువతీ యువకులకు 40 రోజుల పాటు బి.డి.పి.యస్ విజయవాడ వారిచే కోచింగ్ ఇప్పించుటకు మరియు అందులకు అగు ఖర్చు షుమారుగా రూ.14,40,000/-లు (రూపాయిలు పదునాలుగు లక్షల నలుబది వేలు) 2023-2024 సంవత్సర బడ్జెట్ నందు చూపబడిన మొత్తము రూ.40,00,000/-లు (బడ్జెట్ కోడ్ -250203) పద్దు నుండి ఖర్చు చేయుటకు గాను అందులకు గాను స్టాయి సంఘం వారి ముందస్తు అనుమతి పొంది ది.27-05-2023న మేనేజర్, బి.డి.పి.యస్, యమ్.జి రోడ్ విజయవాడ వారికి వర్క్ ఆర్డర్ ఇవ్వడమైనది. సదరు వర్క్ ఆర్డర్ ప్రకారము బి.డి.పి.యస్, యమ్.జి రోడ్, విజయవాడ వారు నిరుద్యోగ యువతీ యువకులకు కంప్యూటర్ కోర్స్ నందు శిక్షణ ఇవ్వడం జరిగియున్నది.

కావున సదరు బి.డి.పి.యస్ సంస్థ వారికి కంప్యూటర్ శిక్షణ నిమిత్తం అయిన వ్యయమును అందులకు గాను కార్పొరేషన్ వారు తీసుకున్న చర్యను క్రమబద్ధీకరించవలసినదిగా (ర్యాటిపై) కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(U1-107522/2023)

12/137- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవనశాఖ యందు పార్కు సూపరు వైజరు గ్రేడ్-II గా పని చేయుచున్న శ్రీ జి.రమణ, ది:14-03-2022న పార్కు సూపరువైజరు గ్రేడ్-I గా పదోన్నతి పొందినందున సదరు పోస్టు ది.14-03-2022 నుండి ఖాళీగా ఉన్నది. సదరు పోస్టును భర్తీ చేయుటకుగాను జి.ఓ.యం.యస్.నెం.398, ఫుడ్ & అగ్రికల్చర్ (Agri.II), డిపార్టుమెంటు, తేది:21-07-1986 ప్రకారము ఈ క్రింది తెలిపిన అర్హతలు కావలసియున్నవి.

1) 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను.
2) పార్కు సూపర్ వైజర్ గ్రేడ్-**3** పోస్టు నందు రెండు సంవత్సరముల సర్వీసు కలిగియుండవలెను.

పార్కు సూపర్ వైజర్ గ్రేడ్-**II** పోస్టులను భర్తీ చేయుటకు శాంక్షన్ పోస్టులు **5** కంటే తక్కువ అనగా రెండు మాత్రమే కలిగియున్నందున, రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించదు. మరియు పార్కు సూపర్ వైజర్ గ్రేడ్-**II** పోస్టు ప్రమోషన్ పోస్టు అయినందున సదరు పోస్టును సర్వీసులో వున్న పార్క్ సూపర్ వైజర్ గ్రేడ్-**III** నుండి ప్రమోషన్ ద్వారా భర్తీ చేయుటకుగాను అర్హత గల అభ్యర్ధుల జాబితాను తయారు చేసి నోటీసు బోర్డు నందు ఉంచుతూ అభ్యంతరములు ఏమైనా ఉన్నయెడల తెలియజేయవలసినదిగా కోరడమైనది.

ఏ విధమైన అభ్యంతరములు రానందున ఈ క్రింది తెలిపిన అభ్యర్ధుల జాబితాను ఖరారు పరచుచూ నోటీసు బోర్డు నందు ప్రచురించడమైనది.

| Sl. No. | Code No. | Name of the employee & Designation | Date of Birth | Date of Joining in the present seat | Caste | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 5316 | K. Babu, Park Supervisor Gr-III | 15-04-1970 | 16-07-2019 | Yerukula ST | - |
| 2 | 5598 | T. Srinivasa Rao, Park Supervisor Gr-III | 12-06-1982 | 16-07-2019 | Rajaka BC A | - |
| 3 | 5927 | Bethapudi Prakash Babu, Park Supervisor Gr-III | 01-07-1983 | 25-10-2021 | Christian Mala BC-C | - |

కావున, పైన తెలిపిన సీనియారిటీ లిస్టు ప్రకారము, సీనియారిటీ లిస్టు నందలి మొదటి పేరు గల శ్రీ కె.బాబు, పార్కు సూపర్ వైజర్ గ్రేడ్-III వారు అర్హత కలిగి ఉన్నందున వారిని పార్కు సూపరు వైజరు గ్రేడ్-II గా రూ.32670-101970 (PRC-2022) టైమ్ స్కేలుపై నియమించుటకుగాను స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి. సి22-125944/2015 -- E.No.10015).

13/138- విజయవాడ నగరపాలక సంస్థ 30వ డివిజన్ రామకృష్ణాపురం దగ్గర ముత్యాలంపాడు D.P స్టేషన్ నుండి - సింగ్ నగర్ STPనకు కలుపు పంపింగ్ మెయిను నందు విజయవాడ- హౌరా రైల్వేట్రాక్ బాక్స్ కల్వర్టు నందు భాగము తుప్పుపట్టి రంధ్రములు పడిపోవుట వలన మురుగునీరు లీకుఅయి ఆ ప్రాంతము అంతయు చెరువువలే తయారై తీవ్ర అనారోగ్యకర పరిస్థితులు ఏర్పడుచున్నవి.

అందువలన సదరు పాడైన పైపు స్థానములో రైల్వే బాక్స్ కల్వర్టు నందు కొత్తపైపు వేసి STP నకు పంపింగ్ చేయవలసి ఉన్నందున, సదరు పనికిగాను SSR 2023-24 ప్రకారము అంచనా ఖర్చు తయారు చేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Replacement of Damaged Sewer pumping main with 600mm dia Pipe line (Muthyalampadu) running through Railway Track Box Culvert from Ramakrishna Puram Connected to Singh Nagar STP. | 35.50 |

పైన తెలుపబడిన పని అత్యవసరము కావున అంచనా ఖర్చు రూ.35.50 లక్షలు వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.No.E11-118256/2023)

14/139- విజయవాడ నగరపాలక సంస్థ 60వ డివిజన్ వాంబే కాలనీ D.P స్టేషన్ నుండి - సింగ్ నగర్ STPనకు కలుపు పంపింగ్ మెయిను నందు వాంబే కాలనీ డ్రైనేజి పంపింగ్ స్టేషన్ వెనుక భాగము తుప్పుపట్టి రంధ్రములు పడిపోవుట వలన మురుగునీరు లీకు అయి ఆ ప్రాంతము అంతయు చెరువువలే తయారై తీవ్ర అనారోగ్యకర పరిస్థితులు ఏర్పడుచున్నవి.

అందువలన సదరు పాడైన పైపు స్థానములో వాంబే కాలనీ డ్రైనేజి పంపింగ్ స్టేషన్ వెనుక భాగం నందు కొత్త పైపు వేసి STP నకు పంపింగ్ చేయవలసి ఉన్నందున, సదరు పనికిగాను SSR 2023-24 ప్రకారము అంచనా ఖర్చు తయారు చేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Replacement of Damaged Sewer pumping main with 500mm dia Pipe line at Back side of Drainage Pumping Station in Vambay Colony. | 23.89 |

పైన తెలుపబడిన పని అత్యవసరము కావున అంచనా ఖర్చు రూ.23.89 లక్షలు వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.No.E11-118258/2023)

15/140- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 పరిధిలో గల కూర్మయ్య వంతెన రోడ్డు మరియు నక్కల రోడ్డు అత్యంత ట్రాఫిక్ రాకపోకలు జరిగే ప్రధాన రహదారులు. సదరు రోడ్లకు బి.టి. లేయరు బాగా పాడైనందున ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది కనుక సదరు కూర్మయ్య వంతెన రోడ్డుకు (ఏలూరు రోడ్డు నుంచి కూర్మయ్య వంతెన వరకు) మరియు నక్కల రోడ్డుకు బి.టి. రెన్యువల్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు రోడ్లకు బి.టి. రెన్యువల్ చేయుట కొరకు రూ.39.20 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Improvement of BT surface road to Kurmayyavanthena road from Eluru road to Kurmayya bridge and Nakkal road in 23rd and 25th Divisions. | **39.20** |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc. E11-118259/2023)

16/141- విజయవాడ నగరపాలక సంస్థ 30వ డివిజన్ రామకృష్ణాపురం దగ్గర సీతారామపురం D.P స్టేషన్ నుండి - సింగ్ నగర్ STPనకు కలుపు పంపింగ్ మెయిను నందు విజయవాడ - హౌరా రైల్వే ట్రాక్ బాక్స్ కల్వర్టు నందు భాగము తుప్పుపట్టి రంధ్రములు పడిపోవుట వలన మురుగునీరు లీకు అయి ఆ ప్రాంతము అంతయు చెరువువలే తయారై తీవ్ర అనారోగ్యకర పరిస్థితులు ఏర్పడుచున్నవి.

అందువలన సదరు పాడైన పైపు స్థానములో రైల్వే ట్రాక్ బాక్స్ కల్వర్టు నందు కొత్తపైపు వేసి STPనకు పంపింగ్ చేయవలసి ఉన్నందున, సదరు పనికిగాను SSR 2023-24 ప్రకారము అంచనా ఖర్చు తయారు చేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Replacement of Damaged Sewer pumping main with 600mm dia Pipe line (Seetharam Puram) running through Railway Track Box Culvert from Ramakrishna Puram Connected to Singh Nagar STP. | 36.65 |

పైన తెలుపబడిన పని అత్యవసరము కావున అంచనా ఖర్చు రూ.36.65 లక్షలు వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.No.E11-118250/2023)

17/142- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 58వ డివిజన్ నందలి నందమూరి నగర్ మెయిన్ రోడ్డు నుండి ఇన్నర్ రింగ్ రోడ్డు వరకు అనుసంధానం గల వశిష్ట కాలనీ మెయిన్ రోడ్డు మట్టి రోడ్డు ఈ మధ్య కురిసిన భారీ వర్షముల వలన రోడ్డు పాడైనందున, సదరు ఈ రోడ్డు నందు నివసించు ప్రజలు బాగా ఇబ్బందులకు గురి అగుచున్నారు, అచ్చట ప్రజల అభ్యర్ధన కొరకు గౌ॥శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు & వైస్ ఛైర్మన్ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు మరియు శ్రీమతి అవుతు శ్రీ శైలజ రెడ్డి, 58వ డివిజన్ కార్పోరేటర్ & డిప్యూటీ మేయర్ సదరు రోడ్డును అభివృద్ధి పరచవలసినదిగా కోరియున్నారు. కావున ఈ రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేయుటకు రూ.36.45 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing BT with Hot mix process to Vasista colony main road from Nandamuri Nagar main road to IRR in 58th division. | 36.45 |

కావున పైన తెలిపిన పనికి అగు వ్యయమును వి.యం.సి సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు చేయుటకు స్థాయి సంఘం వారి ఆమోదము కోరడమైనది.

(Rc.No.E11-118261/23)

18/143- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు మరియు U.O. Note Rc.E.O.A.No.22/2018, Dt.09.08.2023 ద్వారా నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన తేది.01.09.2023 నుండి 30-09-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 15 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలన ఆమోదము పొంది తేది.01.09.2023 నుండి 30-09-2023 వరకు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 15 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.E11-118239/2023)

19/144- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.08.05.2023 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలకసంస్థ ప్రాజెక్ట్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.04.2023 నుండి 20-08-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 61 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

| Abstract of Nomination Works | | | | |
|---|---|---|---|---|
| Sl.No | Category | No.of Works | Total Amount | Remarks |
| 1 | Swach Survekshana | 16 | 65,99,000 | |
| 2 | Mayor , Commissioner (C.M's Programme) | 9 | 33,37,500 | |
| 3 | Corporators-Floor Leader and others | 3 | 9,72,000 | |
| 4 | Street Lighting Staff Salaries | 7 | 26,39,040 | |
| 5 | AC's in Mian Office | 6 | 23,40,000 | |
| 6 | D.P Stations - Urgent Repair Works | 13 | 42,28,000 | |
| 7 | Street Lights - Repairs | 7 | 30,01,500 | |
| Total | | 61 | 2,31,17,040 | |

కావున, విజయవాడ నగరపాలక సంస్థ ప్రాజెక్ట్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు Dt.01.04.2023 నుండి 20-08-2023 వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 61 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.E3-112238/2023)

20/145- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయములో C+G+9 నూతన కార్యాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు అయిన రూ.50.96 కోట్లు నుంచి 800.00 లక్షలు అంచనాతో పునఃప్రారంబించబడింది. సదరు పనిని మెస్సర్స్ సీతారం అండ్ కో, విజయవాడ వారికి అప్పగించడమైనది. సదరు ఏజెన్సీ పనులు చేపట్టి రెండు, మూడో అంతస్తులకు పిల్లర్లు, స్లాబ్ లను పూర్తి చేయడమైనది. తదుపరి బయటి గోడలు, అధికారులు మరియు ఉద్యోగుల కోసం చాంబర్లు ఇంటీరియర్, ఫ్లోరింగ్ మరియు పెయింటింగ్స్, పారిశుద్ధ్యం, నీటి సరఫరా మరియు విధ్యుత్ పరికరముల పనులు పూర్తి చేయుటకు రూ.198 లక్షలు మంజూరు చేయబడినది. కానీ ఎయిర్ కండీషనర్ లు మరియు వాటికి అవసరమైన వస్తువులను మంజూరైన అంచనాలో చూపబడలేదు. దీనిపై ఉన్నతాధికారుల సూచన మేరకు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో కొత్త కార్యాలయ భవనం యొక్క 3వ అంతస్తునకు ఎయిర్ కండీషనర్లను ఏర్పాటు చేయవలసినదిగా తెలిపినారు.

దీని ప్రకారము సర్కిల్ ప్రాంతంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో కొత్త కార్యాలయ భవనములో 3వ అంతస్తుకు ఎయిర్ కండీషనర్లను ఏర్పాటు చేయుటకు SSR 2023-24 మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా అంచనా తయారు చేయగా రూ.49,98,000/- (GST @ 18%, Q.C @ 1.99%, GST on Q.C @ 18% మరియు NAC @ 0.10% తో అన్ని పన్నులతో సహా) గా వచ్చినది.

| | | |
|---|---|---|
| A) | 14 HP Outdoor Unit | 2 Nos |
| B) | 16 HP Outdoor Unit | 2 Nos |
| C) | 4 Way Cassette Type 1.6TR | 2 Nos |
| D) | 4 Way Cassette Type 2.0TR | 6 Nos |
| E) | 4 Way Cassette Type 2.6TR | 2 Nos |
| F) | 4 Way Cassette Type 3.2TR | 6 Nos |
| G) | 4 Way Cassette Type 4.0TR | 2 Nos |
| H) | 18 SWG Copper Pipe various sizes | 999 Mtr |
| I) | UPVC drain piping various sizes | 370 Mtr etc |

పైన తెలిపిన ప్రకారం "Providing Air conditioners to 3rd floor of New office Building at Municipal Corporation office in circle-I area" పనిని మునిసిపల్ నిధుల నుండి చేపట్టుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,98,000/- (అక్షరాల నలబై తొమ్మిది లక్షల తొంబై ఎనిమిది వేలు మాత్రమే) GST @ 18%, Q.C @ 1.99%, GST on Q.C @ 18% మరియు NAC @ 0.10% తో అన్ని పన్నులు కలిపి తయారు చేసిన అంచనా మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.E3-118400/2023)

21/146- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 45వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు పయ్యావుల దశరథ స్ట్రీట్ నందు అంబేద్కర్ రోడ్ నుండి D.No.3-1-251/2C వరకు సిమెంట్ రోడ్డు నిర్మించవలసిందిగా కోరియున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంచనాలు తయారు చేయగా రూ.24,53,000/-లు వచ్చియున్నది.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2023-24 రేట్ల ప్రకారము రూ.24,53,000/-లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 45వ డివిజన్ లో పయ్యావుల దశరథ స్ట్రీట్ నందు అంబేద్కర్ రోడ్ నుండి D.No.3-1-251/2C వరకు నిర్మించుట గురించి.<br>రోడ్ పొడవు : 295.00mt. | 24.53 |
| | మొత్తము | 24.53 |

అంచనా విలువ రూ.24,53,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-115867/2023)

22/147- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 43వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు 43వ డివిజన్ నందు కటేళా నందు ఊర్మిళా నగర్ మెయిన్ రోడ్ నందు వెస్ట్ సైడ్ ఆటో స్టాండ్ రోడ్ నకు CC అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మించవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.49,74,000/-లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ నందు కటేళా నందు ఊర్మిళా నగర్ మెయిన్ రోడ్ నందు వెస్ట్ సైడ్ ఆటో స్టాండ్ రోడ్ నకు CC అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మించుట గురించి.<br>CC అవుట్ ఫాల్ డ్రెయిన్ పొడవు : 215.00mt<br>వెడల్పు : 1.95mt | 49.74 |
| | మొత్తము | 49.74 |

అంచనా విలువ రూ.49,74,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-117087/2023)

23/148- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ నందు సర్కిల్-I, II మరియు III పరిధిలో గల గ్రీన్ బెల్ట్, సెంట్రల్ డివైడర్లు, పార్కులు మరియు ఇతర గ్రీనరీల నిర్వహణ కొరకు మూడు సర్కిళ్ళకు APGBC వారి Empanel లిస్టు ప్రకారము కాంట్రాక్టు పద్ధతిపై ముగ్గురు హార్టికల్చర్ ఆఫీసర్లను తీసుకొనుట జరిగినది. ప్రస్తుతము ఇద్దరు హార్టికల్చర్ ఆఫీసర్లు పని చేయుచున్నారు. వారికి ఒక్కొక్కరికి నెలకు రూ.34,155/-లు చెల్లించుచున్నాము.

కావున ఒక సంవత్సర కాలమునకు నెలకు ఇద్దరికీ రూ.68,310/-లు చొప్పున సంవత్సరానికి అనగా ది.01-07-2023 నుండి 30-06-2024 వరకు మొత్తము రూ.8,19,720/-లు బడ్జెట్ ఆమోదించవలసినదిగా స్థాయి సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.No.H1-116163/2016)

24/149- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్స్ డివిజన్-3 నందు మంచినీటి కుళాయి కనెక్షన్లకు సంబంధించి నీటి కుళాయి కనెక్షన్లు లేకుండా పన్ను వచ్చుచున్నది అని అర్జీలు వచ్చి ఉన్నవి. ఈ విధముగా మంచినీటి కనెక్షన్ లేకుండా నీటి పన్ను వచ్చుచున్నది అని మొత్తముగా 27 అర్జీలు వచ్చి ఉన్నవి. ఈ యొక్క అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించగా మంచినీటి కుళాయి కనెక్షన్ లేకుండా పన్ను వచ్చుచున్నది అని తెలిసియున్నది మరియు "కుళాయి మేళా" సమయంలో మంచి నీటి కుళాయి కనెక్షన్ వేయకుండా పన్ను మాత్రమే వేసినారు అని తెలిసియున్నది.

ఇందుపై నీటి కుళాయి కనెక్షన్ ను ఆన్ లైన్ లో తొలగించుటకు ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తము చెల్లించిన పిదప మాత్రమే వీలు పడుతుంది కానీ నీటి కుళాయి కనెక్షన్ లేకుండా నీటి పన్ను చెల్లించుటకు అర్జీదారులు నిరాకరించియున్నారు.

ఇందు నిమిత్తం పైన తెలిపిన విధంగా వర్క్స్ డివిజన్-3 పరిధిలోని 27 కనెక్షన్లకు సంబంధించి పంపు లేకుండా పన్ను వచ్చుచున్న (వివరములు జత పరచడమైనది) బకాయిలను తొలగించి కుళాయి కనెక్షన్ లేని వారికి ఇకపై నీటి పన్ను రాకుండా చేయుటకు గాను CDMA వారికి లేఖ పంపుటకు అనుమతి కోరుచూ తయారు చేసిన ప్రియాంబుల్ స్థాయి సంఘము వారికి సమర్పించడమైనది.

(ఆర్ సి.నెం. EE III-111913/2022)

25/150- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-09-2023 నుండి ది.30-09-2023వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**ది.13-10-2023వ తేదీ శుక్రవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

26/151- విజయవాడ నగరపాలక సంస్థ లోని ప్రజారోగ్యశాఖ నందు పనిచేయుచున్న శాశ్వత పారిశుద్ధ్య కార్మికులకు (ఆడ మరియు మగ) మొత్తం 524 మందికి మొత్తము 3 జతలు చొప్పున యూనిఫారం, కొబ్బరి నూనె, సోపులు, చీరలు మరియు టవల్స్ 2023-24 సంవత్సరమునకు ఇచ్చుటకు గాను కొటేషన్స్ పిలువగా ఈ క్రింది 3 ఫరముల వారు కొటేషన్స్ యిచ్చియున్నారు. సదరు వివరములు ఈ దిగువన పేర్కొనబడినవి.

| వరుస నెం. | వివరములు | కావలసిన నెంబర్లు | మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డిపార్ట్ మెంటు కార్పొరేషన్ | మెస్సర్స్ కేంద్రీయ భాండారి | మెస్సర్స్ కల్పవల్లి కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ |
|---|---|---|---|---|---|
| 1 | కాకి యూనిఫారం (మగ వారికి ) | 3 జతలు x 11.4 మీ X 304 =3465.6 మీ | 298+5% GST =312.90 పైసా | **347+5%GST =364.35** పైసా | 365+5%GST =383.25 పైసా |
| 2 | చీరలు (ఆడ వారికి) | 3 చీరలు x 220 =660 చీరలు | 1050+5% GST =1102.50 పైసా | 1390+5% GST =1459.50 పైసా | 1375+5%GST =1443.75 పైసా |
| 3 | జాకెట్లు | 3జాకెట్లు x 220=660 జాకెట్లు | 95+5% GST =99.75 పైసా | 113 +5%GST =118.65 పైసా | 135+5%GST =141.75 పైసా |
| 4 | టవల్స్ 1 ½ మీటర్లు | 3 నెం. x 524 = 1572 నెంబర్లు | 205+5%GST =215.25 | 257 +5%GST =269.85 | 210+5%GST =220.5 |
| 5 | కొబ్బరి నూనె | 2.1 లీటర్ x 524 =1100.4 లీటర్లు | రూ.415 per Litre | రూ.670 per Litre | రూ.600 per Litre |
| 6 | డిటర్జెంట్ సబ్బులు | 1.92Kgs x 524 =1006.08 Kg | రూ.25 (250గ్రా) | రూ.33 (250గ్రా) | రూ.37 (250గ్రా) |

| వరుస నెం. | వివరములు | కావలసిన నెంబర్లు | అగు ఖర్చు రూ.లు |
|---|---|---|---|
| 1 | కాకి యూనిఫారం (మగ వారికి ) | రూ.312.90 పై x 3465.6 మీ | 10,84,386.24 |
| 2 | చీరలు (ఆడ వారికి) | రూ.1102.50 పై x 660 | 7,27,650.00 |
| 3 | జాకెట్లు | రూ.99.75 పై x 660 | 65,835.00 |
| 4 | టవల్స్ 1 ½ మీటర్లు | రూ.215.25 పై x 1572 నెం. | 3,38,373.00 |
| 5 | కొబ్బరి నూనె | రూ.415 Per Litre x 1100.4 లీటర్లు | 4,56,666.00 |
| 6 | డిటర్జెంట్ సబ్బులు | రూ.25 x 1006.08 | 25,152.00 |
| మొత్తం అగు ఖర్చు రూ. | | | **26,98,062.24** |

కావున, పైన పేర్కొనబడిన కంపారిటివ్ స్టేట్ మెంటు ప్రకారం మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డిపార్ట్ మెంటు కార్పొరేషన్ వారు మిగిలిన ఫరముల కన్నా తక్కువ ధర నమోదు చేసినారు. కావున, సదరు తక్కువ ధర నమోదు చేసిన మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్ మెంటు కార్పొరేషన్ లిమిటెడ్ వారి కొటేషన్ ఆమోదించుటకు గాను మరియు యూనిఫారములు సరఫరా చేయుటకుగాను అవసరమగు వ్యయం రూ.26,98,062.24 పై. మంజూరు చేయవలసినదిగాను సదరు మొత్తమును క్లాస్-IV ఉద్యోగస్తులకు యూనిఫారం సరఫరా చేయుటకు 2023-24 పై

మోపబడిన బడ్జెట్ నుండి ఖర్చు చేయుటకు గాను స్థాయి సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. ఎఫ్1-107611/2022)

27/152- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రాణిగారితోట 18వ డివిజన్ నందు ఉన్న రామాలయం నుండి తారకరామా నగర్ వరకు ప్రస్తుతం ఉన్న డ్రయిన్ షుమారు 30 సంవత్సరాలు క్రితం అప్పటి జనాభాకు అనుకూలంగా నిర్మించబడింది. ప్రస్తుతం ఉన్న డ్రయిన్ డివిజన్ అవసరాలకు సరిపోవుట లేదు మరియు డ్రయిన్ పూర్తిగా పాడైపోవడంతో పాటు వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే డ్రయిన్‌లోని నీరు పొంగి పొర్లుతూ ఇళ్లలోకి చేరి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది. కావున డివిజన్ కార్పొరేటర్ గారు మరియు కాలనీ వాసుల అభ్యర్ధన మేరకు ఎగ్జిక్యూటీవ్ అధికారివారు ప్రతిపాదనలను తయారు చేయమని అధికారులను అదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటీవ్ అధికారివారి ఆదేశములను అనుసరించి కొత్త డ్రయిన్ కు అంచనాలను తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing RCC Drain from Ramalayam to Tarakarama Nagar at Ranigarithota in 18th division. | 39.72 |
| Total | | 39.72 |

పై తెల్పిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకు అగు వ్యయము రూ.39.72 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.EE-III-116953/2023)

28/153- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రామలింగేశ్వర నగర్ 15వ డివిజన్ నందు ఉన్న ఫిష్ మార్కెట్ నుంచి skew బ్రిడ్జ్ VM రంగా పార్క్ నార్త్ సైడ్ వున్న 64 రోడ్డులలో కొత్తగా వేసిన HDPE లైన్ నుంచి G.I పైప్ లైన్ ద్వారా ప్రజలకు మంచి నీటి సౌకర్యం కల్పించవలసినదిగా గౌరవ డిప్యూటీ మేయర్ శ్రీమతి బెల్లం దుర్గ గారు కోరిన ప్రతిపాదనను గౌరవ కౌన్సిల్ సభ్యులు C.R.No.MC/2023-2024/116, తేది.31.07.2023, ద్వారా ఆమోదం తెలిపియున్నారు.

గౌరవ కౌన్సిల్ ఆమోదం ప్రకారం ఉన్నత అధికారులు ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయగా ప్రస్తుతం ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మంచినీటి సౌకర్యం లేదు అని గమనించి పైన తెలిపిన ఆమోదం ప్రకారం G.I పైప్ లైన్ ద్వారా ప్రజలకు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఇందు నిమిత్తము ఉన్నత అధికారుల ఆదేశములను అనుసరించి G.I పైప్ లైన్ ఏర్పాటుకు గాను అంచనాలను తయారు చేయగా రూ.29.80 లక్షలు వచ్చియున్నది. కావున పైన తెలిపిన పనికి అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Distribution pipe lines to cross roads from Fish Market Old Bridge to Skew bridge VM Ranga park in Bandar Canal side (North Side) in RL Nagar katta 15th division in Work division III area. | 29.80 |
| Total | | 29.80 |

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.29.80 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది. (Rc.EE-III-117942/2023)

29/154- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో కరెన్సీనగర్ వీధి నందు ఉన్న దోసనపూడి సూర్యనారాయణ వీధి మరియు గోకుల్ వారి మెయిన్ రోడ్డు మరియు క్రాస్ రోడ్డులో కొత్తగా డ్రైనేజీ లైన్ మరియు వాటర్ పైప్ లైన్ వేయడం వల్ల ప్రస్తుతం ఉన్నరోడ్డు బాగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం ఆ రోడ్డులో గుంతలు ఏర్పడి వర్షం పడినపుడు అటుగా వెళ్ళే పాదచారులపై వర్షపు నీరు చిమ్ముతుంది మరియు గుంతల కారణముగా తరచుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున డివిజన్ కార్పొరేటర్ మరియు కాలనీ వాసుల కోరిక మేరకు వీలైనంత త్వరగా దోసనపూడి సూర్యనారాయణ వీధి మరియు గోకుల్ వారి మెయిన్ రోడ్డు మరియు క్రాస్ రోడ్డుల పనులు పూర్తి చేయాలని వారు అభ్యర్థిస్తున్నారు. ఇందు నిమిత్తం డివిజన్ కార్పొరేటర్ గారు ఇచ్చిన లెటర్ ఆధారంగా ఎగ్జిక్యూటివ్ అధికారివారు ప్రతిపాదనలను తయారు చేయమని అధికారులను ఆదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటీవ్ అధికారివారి ఆదేశములను అనుసరించి సిమెంట్ రోడ్డు వేయుటకు గాను అంచనాలను తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Division | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|---|
| 1 | 3 | Providing CC Road to Gokul vari street, ponugumativari street and Dosanapudi Suryanarayana Street in 3rd Division. | 39.46 |
| Total | | | 39.46 |

కావున, పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.39.46 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-118406/2023)

30/155- విజయవాడ నగరపాలక సంస్థ, యు.సి.డి విభాగము నందు 17 మంది కమ్యూనిటి ఆర్గనైజర్లు పనిచేయుచున్నారు. ది.12-09-2023న శ్రీ K. శ్రీనివాసరావు మరియు 16 మంది ఇతరులు దాఖలు చేసిన అర్జీ ద్వారా, G.O.Ms.No.104, dt.07-03-2019ని అనుసరించి 11వ PRC ప్రకారము ది.01-01-2022 నుండి ప్రస్తుత బేసిక్ పే పై 23% ఫిట్మెంట్ తమకు అమలుచేయాలని కోరియున్నారు.

ది.14-02-2023న జరిగిన 13వ కార్యవర్గ సమావేశము నందు మినిట్స్ ప్రకారము PRC ని ప్రస్తుత బేసిక్ పే పై 23% ఫిట్మెంట్ అమలుపరచవలసినదిగా తీర్మానించియున్నారు.

మిషన్ డైరెక్టర్, MEPMA వారు జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ది.01-01-2022 నుండి అన్ని క్యాటగిరీల హెచ్.ఆర్ ఉద్యోగుల వేతనానికి 23 శాతం ఫిట్మెంట్ అమలుచేయాలని Rc.No. 541/2023/మెప్మా - AP/E2, dt.23-02-2023 ద్వారా తెలియజేసియున్నారు.

G.O.Ms.No.104, dt.07-03-2019ని అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ మరియు గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ నందు పనిచేయుచున్న కమ్యూనిటి ఆర్గనైజర్లకు సంబంధిత నగరపాలక సంస్థ నిధుల నుండి వేతనములు చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున, యు.సి.డి విభాగము నందు పనిచేయుచున్న 17 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లకు 11వ PRC ప్రకారము ది.01-01-2022 నుండి ప్రస్తుత బేసిక్ పే పై 23% ఫిట్మెంట్ పెంపుదల చేసి బకాయిలు చెల్లించుటకు స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

**జత** : 17 మంది కమ్యూనిటి ఆర్గనైజర్ల వారి జాబితా.

(Rc.U2-104306/2023)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 13-10-2023**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.13-10-2023 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

## ది.13-10-2023న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపుతీర్మానములు

| | |
|---|---|
| 1/126 | ధృవీకరించడమైనది. |
| 2/127 | ఆమోదించడమైనది. |
| 3/128 | ర్యాటిఫై చేయడమైనది. |
| 4/129 | ర్యాటిఫై చేయడమైనది. |
| 5/130 | ర్యాటిఫై చేయడమైనది. |
| 6/131 | ఆమోదించడమైనది. |
| 7/132 | ఆమోదించడమైనది. |
| 8/133 | ఆమోదించడమైనది. |
| 9/134 | ఆమోదించడమైనది. |
| 10/135 | ర్యాటిఫై చేయడమైనది. |
| 11/136 | ర్యాటిఫై చేయడమైనది. |
| 12/137 | ఆమోదించడమైనది. |
| 13/138 | ఆమోదించడమైనది. |
| 14/139 | ఆమోదించడమైనది. |
| 15/140 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 16/141 | ఆమోదించడమైనది. |
| 17/142 | ఆమోదించడమైనది. |
| 18/143 | ర్యాటిఫై చేయడమైనది. |
| 19/144 | ర్యాటిఫై చేయడమైనది. |
| 20/145 | ఆమోదించడమైనది. |
| 21/146 | ఆమోదించడమైనది. |
| 22/147 | ఆమోదించడమైనది. |
| 23/148 | ది.01-07-2023 నుండి ది.30-06-2024 వరకు ఇద్దరు హార్టికల్చర్ ఆఫీసర్స్ లో ఒక్కరికి మాత్రమె ఒక సంవత్సర కాలమునకు చెల్లించుటకు ఆమోదించడమైనది. |
| 24/149 | ఆమోదించడమైనది. |
| 25/150 | రికార్డు చేయడమైనది. |
| | **అదనపు అంశములు:** |
| 26/151 | ఆమోదించడమైనది. |
| 27/152 | ఆమోదించడమైనది. |
| 28/153 | ఆమోదించడమైనది. |
| 29/154 | ఆమోదించడమైనది. |
| 30/155 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘు ఛైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 25/150 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.09.2023 నుండి 30.09.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1.9.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30.9.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 20,91,60,756 | 12,74,04,791 | 33,65,65,547 | 22,66,95,843 | 10,98,69,704 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 5,26,99,178 | | 5,26,99,178 | | 5,26,99,178 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 21,84,34,902 | 7,27,15,710 | 29,11,50,612 | 7,57,22,352 | 21,54,28,260 |
| 3 | అమృత్ పథకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘుము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 8,44,55,330 | | 8,44,55,330 | | 8,44,55,330 |
| 5 | 15 వ ఆర్థిక సంఘుము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 198,02,02,919 | 0 | 198,02,02,919 | 0 | 198,02,02,919 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,45,703 | 0 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,48,274 | 0 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 2,14,367 | 0 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,41,020 | 0 | 2,41,020 | 0 | 2,41,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 10,63,44,665 | 0 | 10,63,44,665 | 0 | 10,63,44,665 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 45,93,370 | 0 | 45,93,370 | 0 | 45,93,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.09.2023 నుండి 30.09.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1.9.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30.9.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 0 | 0 | 0 | 0 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 0 | 0 | 0 | 0 | 0 |
| 31 | కాపు కార్పోరేషన్ నిధులు | 6250071 | | 62,50,071 | | 62,50,071 |

(3)

| 1.09.2023 నుండి 30.09.2023 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 9,62,85,012 |
| 2 | ఇతర పన్నులు | 4,21,80,690 |
| 3 | వృత్తి పన్ను | 1,67,51,204 |
| 4 | డి.పి. యం.ఎస్ | 3,26,05,880 |
| 5 | ఇతరములు | 1,22,97,715 |
| | మొత్తం | 20,01,20,501 |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 16,68,15,962 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 28,84,456 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు, కన్వేయన్స్ ఎలవెన్స్ మరియు P.R.O. గౌరవ వేతనము (4,35,200 + 89,120) | 5,24,320 |
| 4 | జీత భత్యములు | 46,08,716 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 23,87,843 |
| 6 | ఇ.ఎస్.ఐ & ఇ పి ఎఫ్ చెల్లింపులు | 3,11,389 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 54,93,326 |
| 8 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి చెల్లింపులు | 7,82,256 |
| 9 | వాహనముల అద్దె చెల్లింపులు | 6,51,100 |
| 10 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 35,699 |
| 11 | ఇంజినీరింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 10,79,966 |
| 12 | వెహికల్ డిపో "సి" బిల్లులు | 29,93,208 |
| 13 | హార్టికల్చర్ సెక్షన్ "సి" బిల్లులు | 19,23,755 |
| 14 | పి. ఆర్.ఓ. సెక్షన్ "సి" బిల్లులు | 1,13,770 |
| 15 | హెల్త్ సెక్షన్ "సి" బిల్లులు | 5,62,640 |
| 16 | సెక్రటరి సెల్ "సి" బిల్లులు | 51,333 |
| 17 | వాయిస్ సెక్షన్ "సి" బిల్లులు | 14,54,431 |
| 18 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సి" బిల్లులు | 4,06,247 |
| 19 | "సి" సెక్షన్ "సి" బిల్లులు | 4,630 |
| 20 | జోనల్ కమీషనర్ - I "సి" బిల్లులు | 96,396 |
| 21 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 9,21,525 |
| 22 | టెలిఫోన్ బిల్లులు | 15,37,421 |
| 23 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 24 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 2,63,96,462 |
| 25 | పెట్రోల్ కొనుగోలు | 10,92,479 |
| 26 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 9,85,695 |
| 27 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 7,00,000 |
| 28 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 15,47,964 |
| 29 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు | 3,23,854 |
| | మొత్తము | 22,66,95,843 |

(౯)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.84480010201020010O1VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల సెప్టెంబర్ 2023 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| వ.నెం. | వివరములు | మొత్తం (రూ ) |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 7,57,22,352 |
| | మొత్తము | 7,57,22,352 |

(4)

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

11/10/23
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

11/10/23
M3
Supt/c
11/10/23